# తొలి అడుగు

## ప్రణవి

'ప్రగతి పథంలో....
పదండి ముందుకు...పదండి తోసుకు...
పోదాం పోదాం పైపైకి....



తోసుకుపోయినా దూసుకుపోయినా ముందుకి పోతున్నవాడు ముందుకే పోవాలి. కాలు జారితే కిందపడి మూతి పగలగొట్టుకోవాలి. మరి ఈ 'ప్రగతి' రథం పైకి వెళ్ళడే... ఎలా? విషయం క్లియరవ్వకపోతే అంతా బ్రహ్మంగాడి ఫిలాసఫీలా తయారవుతుంది. వాడికంతా బామ్మర్ది బామ్మర్దే! పేకాట పేకాటే!! బైమిస్టేక్ శ్రీశ్రీ గారికంటే ముందు న్యూటన్ మహాశయుడు తగిల్తే... కుంకా, ఆ మాత్రం కూడా తెలీదా... ప్రతి చర్యకీ ఓ ప్రతి చర్యవుంటుందని కూకలేస్తాడు.

ఆ పెద్దాయన అంత ఖచ్చితంగా చెప్పాడు గనక 'ప్రగతి' స్కూలు టీచర్ల బస్సు ముందుకి పారిపోతున్న కొద్దీ...పిచ్చి సమాజం తెల్ల మొహం వేస్కుని వెనకపడాల్సిందే.

అటు సమాజం-ఇటు బస్సు. ఏది చర్య? ఏది ప్రతి చర్య? హలో న్యూటన్ భాయ్, దీని ఆన్సర్‌నీకు తెలీదులే... ఇది బ్రహ్మం గాడి చలన సూత్రం మరి.

ఈ బ్రహ్మం గాడి ప్రగతి రథం, ప్రతి పథంలో దూసుకుంటూ తోసుకుంటూ పైకి...పైపైకి పోవాలంటే...? పేరెంట్స్‌ని సంతోష పెట్టాలి!

సెంట్ పర్సెంట్ రిజల్ట్స్ రావాలంటే...? అందరూ అన్నింటాసెంచరీలు

కొట్టాలి!

అందరూ సెంచరీలు కొట్టాలంటే...? అందరికీ అన్నీ అర్థం అయ్యేలా మనలాంటి మంచి మంచి మేస్టార్లతో పాఠాలు చెప్పించాలి.

అయినా అర్థం కాకపోతే...? పగలూ రాత్రీ పాఠాలన్నీ నోట్లో వేసి రుబ్బించాలి!

అయినా గుర్తుండకపోతే...? కాపీలందించాలి!

చూసిరాయడం కూడా రాకపోతే...? వచ్చిన వాడితో రాయిస్తే సరి!

దటీజ్ ది కాలజ్ఞానం ఆఫ్ బ్రహ్మం ది గ్రేట్.

అవునూ మన వంద శాతం ఫస్టుక్లాసులూ... పాతికో పరకో జిల్లా ర్యాంకులూ.... మూడో నాలుగో స్టేటు ర్యాంకులూ దేనికి కొలపాత్రలు నాయనా, జ్ఞాపక శక్తికా? అవగాహనా సామర్థ్యానికా? కాపీరైటింగ్‌కా?

దేనికైతే ఎవడిక్కావాలి...? మార్కులూ ర్యాంకులూ వస్తే చాలదూ?

అవుంటే చాలు పాములా 'ప్రగతి' అంటే చాలు....అంతా 'ప్రగతి'లో దూకుతారు.

ఎందుకంటే...పదుగురాడు మాట పాడియై ధర చెల్లు! ఈ వేల్టితో నీకూ నాకూ చెల్లు!! ఎందుకంటే... ఏం చెప్పను.... ఎన్నని చెప్పను... ఈవేళ మంచి రోజు. సెప్టెంబరు ఐదు. గురుపూజోత్సవం. ఈ బస్సులో మేస్టర్లందరికీ పూజ. ఏడాదికో తద్దినం!

మరి మనకి? రజతోత్సవ సన్మానం, వారెవ్వా... జన్మానికో శివరాత్రి!!

పాతికేళ్ళు...

పాతికేళ్ళప్పుడు ఊళ్ళోతొలి యూనిఫాం కాన్వెంట్ స్కూల్...'ప్రగతి'

జైల్లో ఖైదీలకీ వుంటుంది యూనిఫాం, 'ప్రగతి'లో విద్యార్థులకీ వుంటుంది.

నేరాల్లో ఘోరాలో చేసి 'శిక్ష' అనుభవిస్తారు వాళ్ళు! ఏ నేరం గురించీ తెలియకుండానే 'శిక్షణ' అనుభవిస్తారు వీళ్ళు. అసలీ యూనిఫారాలెందుకు మాస్టారూ? అందరూ ఒక్కటేనని చెప్పడానికి!

పిల్లలు కదా, ఎదురు తిరిగి ఎందుకని అడగలేరు గనక యూనిఫారాల్లో కుదేసి మరీ చెప్తాం 'అందరూ ఒక్కటే' అని. మరి అందరూ ఒక్కటేనని బెత్తాలు విరగదీసి మరీ వివరించే మనమేస్టార్లకి లేవేం యూనిఫారాలు? ఏం, వాళ్ళంతా 'ఒక్కటి' కారా? అయినా గురువుగారూ, 'ఈలోకం ఆద్యంతమూ వైవిధ్య భరితం' అన్నప్రాథమిక ప్రాపంచిక సత్యం మీద కఫన్ కప్పడం లేదూ మీ యూనిఫారాలు?

అదిగో ఆ బట్టల కొట్టువాడి సాక్షిగా...వడి దగ్గర మనం దొబ్బిన కమీషన్ సాక్షిగా....'అందరూ ఒక్కటే' అని యూనిఫారాలు తగిలించి మరీ చెప్తాం, ఓకే! అందరినీ ఒకేసిలబస్‌తో యూనిఫాంగా ఉతికి మరీ ఒప్పిస్తాం, ఓకే! అందరికీ ఒకే ప్రశ్నా పత్రం ఇచ్చి పరీక్షలు రాయిస్తాం, ఓకే! మరి యూనిఫాంగా అందరికీ సమానంగా మార్కులు కూడా తెప్పించచ్చుగా?

ఎవడూ ఈ మాట అడక్కుండా తప్పించుకు తిరుగుతాం. ఎవడైనా మరీ చాదస్తంగా పట్టుకుంటే పిల్లలందరి ఐక్యూలూ ఒకేలా వుండవు కదండీ అంటూ తప్పించుకుంటాం. మరీ జిడ్డులా తగులుకుంటే మనం సాధించగలిగింది భిన్నత్వంలో ఏకత్వమే తప్ప యూనిఫాం ఏకత్వం కాదంటాం.

మరి అందరి ఐక్యూలూ ఒక్కలా లేనప్పుడు అందర్నీ సిలబస్‌తో ఎలా కొలుస్తారయ్యా అని ఎవరైనా ఎదురు తిరిగితే మాత్రం తప్పంతా గవర్నమెంటు నెత్తిన రుద్ది తప్పుకుపోతాం...దటీజ్ బ్రహ్మ! దటీజ్ ప్రగతి!! అందుకే మన 'ప్రగతి'లో డొనేషన్లూ టరం ఫీజులూ మంత్లీ ఫీజులూ గాడిద గుడ్డు ఫీజులూ ఏకత్వం! మార్కులూ ఎదుగుదలా భిన్నత్వం!

అయినా వురే బ్రహ్మం, అరిస్టాటిల్ ఏమన్నాడూ.... ఎడ్యుకేషనంటే సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ అని చెప్పాలా? పోనీ మనోవికాసానికి? హూం...తిండి కలిగితె కండ కలదోయ్! కండ కలవాడేను మనిషోయ్!!

విద్యార్థులు పరిశుభ్రంగా వుండాలి... బ్రహ్మంగాడి కోసం! క్రమ శిక్షణతో మెలగాలి... బ్రహ్మంగాడికోసం! డిస్టింక్షన్లూ ర్యాంకులూ తెచ్చుకోవాలి... బ్రహ్మం గాడి కోసం! చదువే చిల్లర కొట్టు! మేస్టర్లే సేల్సు మేన్లు!

చదువుని నమ్ముకుంటాం! చదువునే అమ్ముకుంటాం!

బ్రహ్మం డబ్బుగాడు! మనం వేస్టుగాళ్లం!

మరి మన గవర్నమెంట్ ది గ్రేటో?

ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజల సొమ్ముతోనే బలిసి ఆ ప్రజల సొమ్మునే బలి తీసుకుంటోంది. బలి కాకపోతే ఏమిటండీ.... తొక్కలో పాసు మార్కులు రాలేదని పిల్లగాడి నొసటన 'ఫెయిలు' అనే ముద్దర కట్టి, నూటికి తొంభై శాతానికి మించి చదువుకోనివ్వకుండా ఇంటికి పంపించే అధికారం ఎవడిచ్చాడండీ వీళ్ళకి? ఏం పాపం చేశారని వాళ్ళ చదువుకునే హక్కుని కాలరాస్తున్నారు? ఏం, వాళ్ళకి చదవడం రాదా? అర్థం కాదా? అవగాహన లేదా?

**తొక్కలో పాసు మార్కులు రాలేదని పిల్లగాడి నొసటన 'ఫెయిలు' అనే ముద్దర కట్టి, నూటికి తొంభై శాతానికి మించి చదువుకోనివ్వ కుండా ఇంటికి పంపించే అధికారం ఎవడిచ్చాడండీ వీళ్ళకి? ఏం పాపం చేశారని వాళ్ళ చదువుకునే హక్కుని కాలరాస్తున్నారు? ఏం, వాళ్ళకి చదవడం రాదా? అర్థం కాదా? అవగాహన లేదా?**

అయినా వారి చాలీచాలని బతుకులూ... ఇల్లు గడవని ఇబ్బందులూ రెక్కాడినా డొక్కాడని పరిస్థితులూ...అన్నీ తెలిసి కూడా వారిని ఎందుకు నొప్పిస్తున్నారు? చదువునించీ ఎందుకు తప్పిస్తున్నారు? అయినా పిల్లలకి కనీసం పాసుమార్కులైనా రప్పించలేని అసమర్థతకి సిగ్గు పడాలి ముందు.

సిగ్గా... ఎవరూ పడాల్సింది?

బతక లేని బడి పంతుళ్ళా..? బతుకే లేని విద్యా వ్యవస్థా?

మన బస్సు పాలిటి బ్రహ్మంగాడెంతో ఆ తుస్సు పాలిటి గవర్నమెంటూ అంతే...బ్రహ్మ పదార్థం!

ఓ విధంగా బ్రహ్మ పదార్థం మేలే చేస్తోంది.

ఆఫ్టాల్ ముప్పై అయిదుమార్కులు రాలేదని ఏ సెవెన్త్ లోనో టెన్త్‌లోనో పిల్లాడిని మెడపట్టి బైటకి గెంటేస్తుంది. ఆ పసివాడు లోకం తీరు అర్థం అయ్యీ కాని వయస్సులోనే ప్రపంచమనే బృహద్విశ్వ విద్యాలయంలోకి వచ్చిపడతాడు. పడతాడు! లేస్తాడు! ఎదురుపడ్డ దేన్నైనా సరే ఎదుర్కొంటాడు. స్వంత కళ్ళతో చూడటం స్వంత కాళ్ళతో నడవటం స్వంతంగానే ఆలోచించటం నేర్చుకుంటాడు. స్వంత జీవితాన్ని స్వంతంగానే జీవిస్తాడు. అందులోని 'తీపి'ని మీ చదువులు మింగేస్తే మింగెయ్యవచ్చుగాక, మిగిలిన ఆ చేదునే తియ్యగా అనుభవిస్తాడు.

మరి అన్నింటా క్లాసు మార్కులు తెచ్చుకుంటూ అడ్డమైన క్లాసులన్నీ క్లాసుగా మింగిన క్లాసు స్టూడెంటు గాడికి క్లాసు పుస్తకాలు తప్ప ప్రపంచం తెలీదు. చదువు తప్ప మరో పని గురించి తెలీదు. అలాంటి క్లాసు వీరుడు జీవితంలో ఏం కాగలడు, మహా అయితే నిరుద్యోగి! కాకుంటే చిరుద్యోగి!

అయినా ఇంజనీరుగారూ మీరుపనిచేసే కాంట్రాక్టరుగారు ఏం చదువుకున్నారో ఓసారి ఆలోచిస్తే ఏమనిపిస్తుంది...వ్యక్తుల వెన్నువిరిచే విద్యా నీకు జోహార్లు!!

ఏది ఏమైనా బ్రహ్మ బ్రహ్మమే! బ్రహ్మ పదార్థం బ్రహ్మ పదార్థమే!

బ్రహ్మం దగ్గర డబ్బుంది. మరి బ్రహ్మ పదార్థం దగ్గర...? ఓటుంది!!

అడ్డమైన చదువుల్నీ చెడ చదివి, ఆహా ఓహో ర్యాంకులన్నీ మెడనిండా దిగేసుకుని ఆఫీసార్లయిన యంత్రాంగపు మేధావులంతా ,ఏ మంత్రాంగపు చేతి కీలుబొమ్మలో ఆ మంత్రాంగపు డ్రైవర్లు ఎవరు నాయనా... ఓట్లు పడో పడకో... వేసుకునో వేయించుకునో...అడ్డదారినో దొడ్డి దారినో చట్టసభల్లో దూరిన అణాకాణీ అరకొర చదువుల పెద్ద మనుషులే. ఆ సర్టిఫికెట్ల లో ముప్పాతిక మువ్వీసం ప్రెస్టేజీ కోసం కొనుక్కున్నవే. ఈ మాత్రం తెలినిదెవరికి బాసూ!

అవునా బ్రహ్మం, చదువు కంటె సర్టిఫికెట్లమ్ముకోవడం లాభదాయకం. ఈమాత్రం వాడికి తెలుసు. చవగ్గా బేరం ఆడిమరీ ఆకర్షణీయమైన డిగ్రీలు కొనుక్కున ఊరికో స్కూలు పెట్టి నడుపుతున్న ఘటాను ఘటికుడు. చట్టాన్ని గౌరవించే పెద్దమనిషి కదా, బ్రహ్మపదార్థం లాగే దోపిడి చేసినా చట్టానికీ న్యాయానికీ లోబడే చేస్తాడు.

సర్టిఫికెట్...సర్టిఫికెట్...హిట్ వికెట్!

ఎందుకొచ్చిన సర్టిఫికెట్... రాక్షసుడి మంచం లాగా,

అనగా అనగా ఓపేదరాసి పెద్దమ్మ కథలో ఓ రాక్షసుడు. వాడికో వసతి గృహం. అందులో ఓ నులక మంచం. వచ్చిన అతిథుల్ని దానిమీద పడు




టివి ప్రేక్షకులు తులసి, పార్వతిని మరిచిపోయారు. ఇప్పుడంతా 'మిలి' సీరియల్ గురించే మాట్లాడుకుంటున్నారు. మిలి పాత్రను వేస్తున్న మోనా ఇప్పుడు ప్రముఖ టివి తారగా మారిపోయింది. మొదట్లో 'మిలి' ఆఫర్‌ని ఆమె తిరస్కరించింది. అయితే అదృష్టం ఆమెనే వరించింది. పియర్స్, జాన్సన్ సోప్ యాడ్స్‌లో నటించిన మోనా లక్కీగా స్టార్ టివి దృష్టిలో పడడంతో వరసగా అవకాశాలొస్తున్నాయి. ఇప్పుడు మోనా బయటికెళితే జనం ఆమెని గుర్తుపడుతున్నారు. ఆటోగ్రాఫ్‌లు అడుగుతున్నారు. ఒక నటికి ఇంత కంటే కావాల్సిందేముంది. ఇప్పుడామె బాలీవుడ్‌లో ఛాన్స్ కోసం ప్రయత్నిస్తోంది. యాష్ చోప్రా అవకాశం ఇవ్వబోతున్నాడని టాక్.

కోబెడతాడు.

వచ్చిన ఆ అతిథి కొలతలుసరిగ్గా మంచానికి సరిపోవాలి. ఇదీ ఆ రాక్షసుడు పెట్టుకున్న రూలు. ఆ రూలు ప్రకారం వచ్చిన అతిథిని ఆ మంచంతోకొలుస్తాడు. పొట్టి అయితే మెడ పట్టుకునిసాగదీసి సరిపెడతాడు! పొడుగైతే మెడ కోసి సరిపెడతాడు. పొడుగైనా పొట్టయినా అతిథికి చావూ తప్పదు. ఆ అతిథిని రాక్షసుడు తిని తేన్చకా తప్పదు.

అప్పుడెప్పుడో స్వాతంత్ర్యానికి పూర్వం ఓ మెకాలే అనే లార్డుగారుండేవారు. ఆయన కూడా ఓ చదువుల చట్రం తయారు చేసిపెట్టిపోయాడు. ఆ తరవాత బ్రహ్మపదార్థాలూ ప్రస్తుతం బ్రహ్మలూ దాన్నే సర్టిఫికెట్లనబడే మెకాలే బ్రాండు మంచాలుగా అభివృద్ధి చేశారు. విద్యార్థుల్ని, కరిచీ కొలిచీ తొలిచేస్తున్నారు. అన్నీ ఉత్తుత్తి కొలకలే.

బ్రహ్మంగాడు ఎంత మెకాలే మంచాలమ్ముకుంటుంటే మాత్రం మన క్లాసుమేటే కదా, అందులోనూ ఈరోజు టీచర్స్‌డే... పోన్లే వదిలి పెట్టేద్దాం. ఎన్ననుకున్నా ఎలా గడిపినా పాతికేళ్ళుగా తనూ బ్రహ్మం ఒకరికొకరుగా బతికారు. వాడు మాత్రం తనలా ఆలోచించడా? ఎందుకాలోచించడూ...లోచిస్తాడు! అర్థం చేసుకుంటాడు!

అలా అర్థం చేసుకున్న ప్రతిసారీ కొత్త మంచాలకి ఆర్డరిస్తాడు. కొత్త బ్రాంచిని తెరుస్తాడు. చదువుని అమ్మి బాల్యాన్ని కొని మార్కుల గుట్టలు పోస్తాడు. నెల్లూరు ప్రతి తిరుపతి ప్రగతి హైదరాబాద్ విజయవాడ విశాఖపట్నం కర్నూలు వరంగల్ ఇలా శాఖోపశాఖలుగా ప్రగతులు. బ్రహ్మంగాడి వసతి గృహాలు అవి. ఉత్పత్తి చేసే వేలాది మంచాలు!

తాతలు తండ్రులు మనం ఆ మెకాలే మంచాలకు బలయ్యాం. కనీసం ముందు తరాన్నైనా వాటి బారినించీ కాపాడదాం... వాళ్ళకైనా చిటికెడు బాల్యాన్ని చవి చూపిద్దాం. వాళ్ళేనైనా ఏం చదివాడన్నదాన్నే తప్ప ఏం నేర్చుకున్నాడన్నదాన్ని ఎంత మాత్రం కొలవలేని సర్టిఫికెట్ల కబంధ హస్తాలనించీ రక్షిద్దాం.

ఎందుకురా బ్రహ్మం అలా వెక్కిరింతగా నవ్వుతున్నావ్?

ఏమిటీ ఎక్కడా ఎప్పుడూ ఎలా మొదలు పెట్టాలి... మార్పు అంత సులభంగా వచ్చేస్తుందా అనికదూ?ది ఈ ఒక్కరోజూ ఒకేసారి అనుకున్నది కాదు.

వేరే బతుకుదారి కానక నీ దగ్గర మంత్రసానిగా చేరినప్పుడే అనుకున్నాను.

ప్రగతికి బొడ్డుకోసి పేరుపెట్టినప్పుడూ... నా ఆలోచనల్ని నీకు పెట్టుబడిగా అమ్ముకున్నప్పుడూ.. విద్యారంగంలో 'ప్రగతి' సాధించడానికి చెయ్యవలసిన దాన్ని నువ్వు చెయ్యకుండా అడ్డుకున్నప్పుడూ...చెయ్య కూడదని తెలిసినా నువ్వు అదే చేసినప్పుడూ... 'మంచి' అన్నవి నీ చేతుల్లో 'చెడు'గా మారి నీజేబుకి మాత్రమే 'మంచి' జరిగినప్పుడూ...

చదువన్నది 'ప్రగతి'లో వెట్టి చాకిరీగా మారి... మార్కుల వేటలో విద్యార్థుల్ని వేట కుక్కల్లా వెంటాడిన ప్రతి క్షణమూ అనుకుంటూనే వున్నాను. అయినా బ్రహ్మం, ఇన్ని అనుకోవడాలు దేనికీ 'ప్రగతి'లో పాతికేళ్ళుగా చదువుకి సంబంధించి ఏం చెయ్యకూడదో ప్రత్యక్షంగా తెలుసుకున్నా. ఆ మాత్రం చాలదా ఏం చెయ్యాలో అర్థం కావడానికి?

కొత్త ఇంటిని కట్టాలంటే పాత ఇంటిని పడగొట్టాలి. బ్రహ్మలకీ బ్రహ్మపదార్థాలకీ తొడగొట్టాలి. ఎవరో ఒకరు... ఎప్పుడో ఒకప్పుడు... ఎక్కడో ఒక చోట నడుం కట్టాలి.

మార్పు కావాలనుకున్నప్పుడు...

మార్పు తేవాలనుకున్నవాడు...చెయ్యవలసింది మారడమే తప్ప బ్రహ్మల్నీ బ్రహ్మపదార్థాల్నీ మార్చడం కాదు.

పాతికేళ్ళ అనుభవం నేర్పిన పాఠాల్నీ గుణపాఠాల్నీ రంగరించి మళ్ళీ బాల్యంలో చేరాలి...

అందుకే తను ఎప్పటి నుంచో ఫైల్లో మోస్తున్న రాజీనామా పత్రాన్ని తీశాడు.

అందులో...

'నాకు సహకరించాలనిపిస్తే సాయంత్రం మా ఇంటికి భోజనానికి రా. లేకపోతే నా రాజీనామాని ఆమోదించు' అన్న వాక్యాల్ని అండర్‌లైన్ చేశాడు. దాన్ని కవర్లో పెట్టాడు.

డ్రైవరు దగ్గరకి వెళ్ళి బస్సు ఆపించాడు. ఆ కవర్ని బ్రహ్మానికిమ్మన్నాడు.

భవిష్యత్ ప్రణాళికల్ని మననం చేసుకుంటూ... పదండి ముందుకు పదండి తోసుకు పోదాం పోదాం పైపైకి అని పాడుకుంటూ ముందుకి వేశాడు, 'తొలి అడుగు'.

★